
పల్లె వెలుగు రాదేమి..




పడకల్‌లో దొంగల బీభత్సం.. నగదు

AKSHARA TODAY

అక్షర టుడే

TOWARDS... TRUTH. TRUST. TREND

www.aksharatodaynews.com

## బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలి



**అక్షరటుడే, ఆర్మూర్ :** కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ బీసీ సెల్ పట్ట ణాధ్యక్షుడు దొండ రమణ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శ నమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణ లక్ష్మి పథకానికి చట్టబద్ధత కల్పించకపోవడం వల్ల నేడు హైకోర్టులో న్యాయపరమైన సమ స్యలు తలెత్తాయన్నారు. అయితే ఈ పథకాలనే నిలిపివేస్తున్నారంటూ అబ ద్ధపు ప్రచారం చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఈ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ పూజలు




జిల్లావ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. నగరంలోని గంజ్‌లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించేందుకు సుహాసినులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సదర్భంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మహిళలు పూజల్లో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మహిళలు తమ ఇళ్లల్లోనూ వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. నగరంలో రైల్వే కమాన్, రైల్వేస్టేషన్ వద్ద పూల దుకాణాలు, గంజ్‌లో పూజాసామగ్రి దుకాణాలు సందడిగా కనిపించాయి.

– అక్షరటుడే, నిజామాబాద్ సిటీ









ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షా లు సరిగా పడవని.. వరి సాగు చేయొద్దని అధికారులు సూచించారు. ఆరుతడి పంటలు వేసుకోవాలని అవగాహన కల్పించారు. అయినా కూడా జిల్లాలో రైతులు వరి వైపు మొగ్గు చూపారు. ప్రతి ఏటా సాగుచేసే పంట కావడంతో రిస్క్ తక్కువ అనే ఉద్దేశంతో వరి నాట్లు వేశారు. వరి తర్వాత అత్యధికంగా సోయాబీన్ పంటకు రైతులు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే వరిపంటలో ఎక్కువ శాతం సన్నరకం సాగుపై దృష్టి సారించారు.

- అక్షరటుడే, కామారెడ్డి

# వద్దన్నా.. వరి వేశారు

జిల్లాలో వరినాట్లు పూర్తయ్యాయి. మొదట్లో వర్షాలు పడక పోవడంతో రైతులు ఆందోళన చెందారు. అయితే జులై చివర్లో వర్షాలు పడటంతో వరి నాట్లు పూర్తి చేశారు. ఆగస్టు 17వ తేదీ నాటికి జిల్లా వ్యవసాయ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 25 మండలాల్లో కలిపి 3.14లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ప్రభుత్వం 3.9 లక్షల ఎకరాల్లో వరి వేస్తారని అంచనా వేయగా.. అంచనాకన్నా 4,776 ఎకరాలు అధికంగా వరి వేశారు. అత్యధికంగా గాంధారి, జుక్కల్ మండలాల్లో వరిపంట సాగైంది.

**వానాకాలంలో 3.14 లక్షల ఎకరాల్లో వరి సాగు**

### కరుణించిన వరుణుడు

ఎల్‌నినో ప్రభావంతో సీజన్ ప్రారంభంలో వర్షాలు పడలేదు. జులై 20 తర్వాత వరుణుడు కరుణించాడు. మిగతా జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదు అయినా.. కామారెడ్డిలో మాత్రం సాధారణం కంటే అధిక వర్షాలు పడ్డాయి. దీంతో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. చెరువులు నిండుకుండల్లా మారాయి. దీంతో రైతులు వరి వేశారు. ఆగస్టు నాటికి జిల్లాలో 534 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 662 మి.మీ నమోదైంది. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు పొంగి పొర్లాయి.

**ఆరుతడి పంటలు అంతంత మాత్రమే**

**జిల్లాలో అధిక వర్షపాతం నమోదు**

### వాణిజ్య పంటలపై ఆసక్తి

వరికి బదులుగా సోయాబీన్, పత్తి, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటల సాగుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. సోయాబీన్ 87,736 ఎకరాలతో జిల్లాలో రెండవ అతిపెద్ద పంటగా నిలిచింది. మద్నూర్ 24,200 ఎకరాలు, జుక్కల్ 17,850 ఎకరాలు, బిచ్కుంద 14,955 ఎకరాలతో ముందున్నాయి. గతేడాదితో పోలిస్తే సోయా విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. రైతులు సన్నరకం వరి సాగు చేశారు. 2.51 లక్షల ఎకరాల్లో సన్న రకాలు సాగైనట్టుగా వ్యవసాయ శాఖ పేర్కొంది. మార్కెట్‌లో సన్న బియ్యానికి మంచి ధర రావడం, ప్రభుత్వ కొనుగోళ్లలో ప్రాధాన్యత ఉండటం, ఎగుమతులకు డిమాండ్ ఉండటంతో వీటిని సాగు చేశారు.

### ఆదరణ తక్కువ

ఆరుతడి పంటల విషయంలో మాత్రం రైతుల ఆసక్తి అంతంత మాత్రంగానే ఉంది. జొన్న 8 ఎకరాలు, చిరుధాన్యాలు 20 ఎకరాల్లోనే సాగయ్యాయి. పెసర 2,198 ఎకరాలు, మినుము 1,851 ఎకరాలకు పరిమితమైంది. మార్కెట్‌లో ధరలు స్థిరంగా లేకపోవడం, గిట్టుబాటు తక్కువగా ఉండటం వల్ల రైతులు ఈ పంటలపై ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.

| జిల్లాలో పంటల సాగు ఇలా | పంట | వరి | సోయాబిన్ | కంది | మొక్కజొన్న | పత్తి |
|---|---|---|---|---|---|---|
| | సాగు విస్తీర్ణం (ఎకరాల్లో) | 3.14 లక్షలు | 87,736 | 47,237 | 47,237 | 45,864 |



## అంకాపూర్ గ్రామాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి

**అక్షరటుడే, ఆర్మూర్:** మండలంలోని అంకాపూర్ గ్రామాన్ని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. అంకాపూర్‌లో కొనసాగుతున్న డబుల్ బెడ్‌రూంల నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి మంత్రి పరిశీలించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే సొంత గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులను వేగవంతం చేస్తూ, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిధులు మంజూరుకు అనుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి, తహశీల్దార్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యపై స్పందించిన పోచారం.. బస్సు సర్వీస్ ప్రారంభం

**అక్షరటుడే, బాన్సువాడ:** విద్యార్థుల సమస్యను తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించారు. ప్రత్యేక బస్ సర్వీస్‌ను ఏర్పాటు చేయించి శుక్రవారం ప్రారంభించారు. కొల్లూరు, దామరంచ, రైతునగర్, అన్నారం, చించోలి, కిష్టాపూర్, బీర్కూర్, తిమ్మాపూర్, బొమ్మందేవ్‌పల్లి చౌరస్తా పరిసర గ్రామాల నుంచి నిత్యం ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలకు విద్యార్థులు వెళ్తుంటారు. అయితే బస్సు సర్వీసు లేక విద్యార్థులు సమయానికి కళాశాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఈనెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి విద్యార్థులు తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన పోచారం, బాన్సువాడ డిపో మేనేజర్ రవి కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన సూచనల మేరకు బాన్సువాడ నుంచి కొల్లూరు, దామరంచ, రైతునగర్, అన్నారం, కిష్టాపూర్, బీర్కూర్, తిమ్మాపూర్, బొమ్మందేవ్‌పల్లి చౌరస్తా మీదుగా డిగ్రీ కళాశాల వరకు ప్రత్యేక బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేశారు. ఈ బస్సు సర్వీస్‌ను శుక్రవారం బాన్సువాడ బస్టాండ్‌లో పోచారం శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్వయంగా బస్సులో డిగ్రీ కళాశాల వరకు ప్రయాణించారు. ఉదయం, సాయంత్రం బస్సును నడపాలని డిపో మేనేజర్‌కు సూచించారు.

## సింగపూర్ విద్యావిధానం పరిశీలనకు హెచ్‌ఎం నరేష్ ఎంపిక

**అక్షరటుడే, నిజామాబాద్ అర్బన్:** సింగపూర్ పాఠశాలల విద్యావిధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడి ఉత్తమ బోధనా పద్ధతులను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 12 నుండి 19 వరకు నిర్వహించే విదేశీ అధ్యయన పర్యటనకు ప్రతి జిల్లా నుండి ఎంపిక చేసిన ఉపాధ్యాయుల బృందాన్ని పంపుతోంది. ఈ పర్యటనకు నిజామాబాద్ జిల్లా నుండి సుద్ధపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, డిచ్‌పల్లి డివిజన్ మండల విద్యాధికారి గోషికొండ నరేష్ ఎంపికయ్యారు. సింగపూర్ పాఠశాలల్లోని నూతన విద్యావిధానాలు, సాంకేతికతను అధ్యయనం చేసి, వాటిని మన రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశానికి హెచ్‌ఎం గోషికొండ నరేష్ ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ విద్యావ్యవస్థలో ఉపయోగిస్తున్న నూతన సాంకేతిక బోధనా పద్ధతులను లోతుగా అధ్యయనం చేసి, తిరిగి వచ్చాక మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సులభతరమైన, నాణ్యమైన బోధన అందించేలా కృషి చేస్తానని చెప్పారు. తదనంతరం, తనను ఈ పర్యటనకు ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎత్తైన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్ఠించడం చారిత్రాత్మకం : ధన్‌పాల్



**అక్షరటుడే, ఇందూరు:** చారిత్రాత్మకమైన ఖిల్లా రామాలయంలో ఎత్తయిన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్ఠించడం చారిత్రాత్మకమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని హిందూ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రకూట రాజులు నిర్మించి, చత్రపతి శివాజీ మహారాజ్ గురువు సమర్థ రామదాసు అభివృద్ధి చేసిన ఖిల్లా రామాలయంలో 101 అడుగుల ధర్మ ధ్వజాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ధర్మ కార్యానికి హిందువులంతా ఏకమవ్వాలన్నారు. నగరవాసులందరికీ కనపడేలా ఎత్తైన ధ్వజాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గురుప్రసాద్, కార్యదర్శి మారయ్య గౌడ్, మాజీ ఛైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, కోశాధికారి వాసు, గంట లింగం, హిందూ సంస్థల ప్రతినిధులు కల్పె చిరంజీవి, నరేష్, ప్రవీణ్, సూరి, సంతోష్, సాయిరాం, సాయి, సందీప్ పాల్గొన్నారు.

## ఏబీవీపీ ధర్నాతో కామారెడ్డి రణరంగం

**అక్షరటుడే, కామారెడ్డి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు షబ్బీర్ అలీ ఇంటి ముట్టడికి యత్నించారు. కామారెడ్డి పట్టణంలో ఈ ఘటన శుక్రవారం జరిగింది. కామారెడ్డి పాత బస్టాండ్ ప్రాంతం విద్యార్థుల నినాదాలతో మారుమోగింది. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు వెయ్యికి పైగా విద్యార్థులు అడ్మిషన్ పొందారు. గతంలో కంటే మూడింతల విద్యార్థులు అడ్మిషన్లు పొందడంతో కళాశాలలో ఉన్న 10 తరగతి గదులు ఏమాత్రం సరిపోవడం లేదు. దాంతో గత కొద్దిరోజులుగా కళాశాలలో గదులను ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు కోరుతూ వస్తున్నాయి. గురువారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో నిజాంసాగర్ చౌరస్తాలో భారీ ఎత్తున ధర్నా చేపట్టగా శుక్రవారం ఏబీవీపీ నాయకులు వందలాది మంది విద్యార్థులతో ఏకంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇంటి ముట్టడికి సిద్ధమయ్యారు. అప్రమత్తమైన పోలీసులు షబ్బీర్ అలీ ఇంటికి వెళ్లకుండా రైల్వే స్టేషన్, ఇందిరా చౌక్ వద్ద విద్యార్థుల ర్యాలీని అడ్డుకున్నారు. దాంతో విద్యార్థులు ఇందిరాచౌక్ వద్దనే బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసులు భారీగా చేరుకుని విద్యార్థులు, ఏబీవీపీ నాయకులను సముదాయించే ప్రయత్నం చేసినా వినిపించుకోలేదు. తమ ఇబ్బందులపై విద్యార్థులు ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దాంతో పోలీసులు ఏబీవీపీ నాయకులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించగా విద్యార్థులు ప్రతిఘటించారు. అయినా పోలీసులు ఏబీవీపీ నాయకులను లాక్కెళ్లి డీసీఎం వ్యానులో ఎక్కించారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. వెయ్యి మంది విద్యార్థులున్న కళాశాలలో 10 తరగతి గదులు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. గత ఐదేళ్లుగా సరైన తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, బెంచీలు వంటి కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు చెట్ల నీడన పాఠాలు వినాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే మారుమూల మండల కేంద్రాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. వెంటనే కళాశాల సమస్యలను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.



## ఈతవనాలను కాపాడుకోవాలి



**అక్షరటుడే, లింగంపేట:** వనమహోత్సవం కార్యక్రమంలో నాటిన ఈత వనాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంద ని ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ అన్నారు. పర్మల్ల గ్రామంలో వన మహ త్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఊర చెరువు కట్టకు ఈత మొక్కలు నాటారు. అనంతమైన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఈతవనాలతో లబ్ధి చేకూరుతుందని ప్రతి గ్రామంలోని చెరువు కట్టపై ఈతవనాలు నాటుకోవాలని సూచించారు. కార్య క్రమంలో సర్పంచ్ గడ్డం బాబాయి నరేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సీజీఆర్ఎఫ్ మెంబర్ రాజా గౌడ్, ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి లెగ్గేల రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, బద్ద చందు, బద్ద ప్రభు రాజు, బాలకిషన్, సాయిలు, సాయిబాబు, ఉపాధి కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యూఐ యువ నాయకులపై సస్పెన్షన్ రద్దు

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** జిల్లాలో ఎన్ఎస్‌యూఐ నాయ కులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మాజీ ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణురాజ్, 48వ డివిజన్ మాజీ అధ్యక్షుడు వుంద్ర సాయికిరణ్, ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేన్ దీప్‌లపై సస్పెన్షన్ ఉత్తర్వుల రద్దు చేస్తూ ప్రాథమిక సభ్య త్వాన్ని తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు రామకృష్ణ తెలిపారు. కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ కార్యక్రమంలో జరిగిన క్రమశిక్షణా రాహిత్యం కారణంగా ఏప్రిల్ 8న ఈ ముగ్గురిపై సస్పెన్షన్ విధించామని ఆయన పేర్కొన్నారు. అనతరం విషయాన్ని పునఃపరిశీలించి, సమగ్రంగా చర్చించిన అనంతరం, సస్పెన్షన్, ప్రాథమిక సభ్యత్వ రద్దు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్ణయించిందన్నారు. పైన పేర్కొన్న ముగ్గురు నా యకులతో పార్టీ నాయకులు లేదా కార్యకర్తలు సంబంధాలు కలిగి ఉండకూడదనే నిబంధనలు పూర్తిగా రద్దు చేయబడ్డాయని పేర్కొ న్నారు. సదరు నాయకులు ఇకపై పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ, ఏఐసీసీ, అధిష్టానం సూచనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించామన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

**అక్షరటుడే, ఆర్మూర్ :** మండలంలోని అంకాపూర్ గ్రామానికి విచ్చే సిన రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కౌన్సిలర్ నర్మే నవీన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తమ స్థలాల్లో బేస్‌మెంట్ వేసుకున్న వారికి కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేయాలని కోరారు. ఈ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ సానుకూలంగా స్పం దించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



**ఈ ఆధునిక యుగంలో పల్లెవెలుగు బస్సు ముఖం చూడని పల్లెలు ఉన్నాయంటే అది అతిశయోక్తి కాదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిగ్రామానికి పల్లె వెలుగు బస్సులను నడుపుతున్నామని చెబుతున్నా.. ఇది ఆచరణలో జరగట్లేదు. గాంధారి మండలంలో ఏకంగా 8 గ్రామపంచాయతీలతో పాటు వాటి అనుబంధ తండాలకు దాదాపు 20ఏళ్లుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.**

**– అక్షరటుడే,గాంధారి**



# ‘పల్లె వెలుగు’ రాదేమి..!

- 20 ఏళ్లుగా బస్సుకు నోచుకోని పల్లెలు
- 8 పంచాయతీలకు బస్సు సౌకర్యం నిల్
- ప్రైవేట్ వాహనాలు, లిఫ్టులే దిక్కు..
- అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం

గాంధారి మండలంలోని తిప్పారం, తిప్పారం తండా, గొల్లాడి తండా, సోమారం తండా, పిసికిల్ గుట్ట, పెద్ద గుజ్జుల తండా, చిన్న గుజ్జుల తండా, లొంక తండా, దుర్గం, బీరుమల తండా, నిర్మల్ తండాల పరిధిలో వేలాది మంది జనాభా నివసిస్తున్నారు. ప్రతినిత్యం విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు మండల కేంద్రానికి వెళ్లడానికి సొంత ద్విచక్ర వాహనాలు లేదా ప్రైవేట్ స్కూల్ బస్సులు, లిఫ్టులపై ఆధారపడాల్సి వస్తోంది.

### ఓక్క ప్రమాదంతో నిలిచిపోయిన సర్వీస్!

2006 ప్రాంతంలో ఈ రూట్‌లో బస్సు సర్వీస్ విజయవంతంగా నడిచేది. అయితే, సీటు కోసం ఒక వ్యక్తి రుమాలు వేసే క్రమంలో టైరు కింద పడి ప్రమాదవశాత్తు మరణించాడు. అప్పటి నుండి ఆర్టీసీ అధికారులు ఈ మార్గంలో బస్సులు నడపడం పూర్తిగా నిలిపివేశారు. ‘ఎక్కడైనా ప్రమాదం జరిగితే సరిదిద్దాలి గానీ, ఏకంగా సర్వీసునే బంద్ చేయడం ఏంటి’ అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

### వినతులు ఇచ్చినా ఫలితం శూన్యం

తమ గ్రామాలకు బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని మాజీ, ప్రస్తుత ఎమ్మెల్యేలతో పాటు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. తమ గ్రామాలకు బస్సు వేయాలని వేడుకుంటున్నారు.

### ప్రైవేట్ వాహనాలే దిక్కు...

గాంధారి మండల కేంద్రానికి వెళ్లాలంటే ప్రైవేట్ స్కూల్ బస్సులు లేదా రోడ్డుపై వెళ్లే వాహనదారులను లిఫ్ట్ అడిగి వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉంది. ఇలాంటి కష్టం ఎవరికీ రాకూడదు. **– విలాస్, రైతు**

### ఎరువులు తెచ్చుకోవడమూ భారమే..

వ్యవసాయానికి కావలసిన ఎరువులు, విత్తనాలు మండల కేంద్రం నుంచి గ్రామానికి తీసుకురావాలంటే ప్రైవేట్ వాహనదారులు అడిగినంత ఛార్జీ చెల్లించాల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి బస్సులు ఏర్పాటు చేయాలి. **– బోధన్ నాయక్, రైతు**



## ప్రైవేట్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి : ట్రస్మా వినతి

**అక్షరటుడే, బోధన్:** ప్రైవేట్ ఉపాధ్యాయుల కు రక్షణ కల్పించాలని ట్రస్మా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బోధన్ పట్ట ణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. నల్గొండలో ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు భారీర్యాలీ చేపట్టారు. వెయ్యి మందికి పైగా టీచర్లు ర్యాలీలో పాల్గొని ‘రూపారెడ్డి అమర్ రహే’ అంటూ నినాదాలు చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు బోధన్ ఆర్డీవోను కలిసి వినతిపత్రం సమర్పించా రు. రూపారెడ్డి హత్యకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్, పట్టణ అధ్యక్షుడు హరికృష్ణ పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఫొటోగ్రాఫర్లకు సన్మానం



**అక్షరటుడే, బాల్కొండ:** ఫొటోగ్రఫీ దినో త్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ రంగంలో సేవలందిస్తున్న వారిని శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను చిత్రాల రూపంలో ప్రజలకు చేరవేయడంలో ఫొటోగ్రాఫర్ల పాత్ర ఎంతో ముఖ్యమని నిర్వా హకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సిద్ధ రమేష్, ప్రధాన కార్యదర్శి మనోహర్, కోశాధికారి గంగాధర్, సీనియర్ సభ్యులు రమేష్, రాంరాజ్ తదిత రులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**అక్షరటుడే, బాన్సువాడ:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బాన్సువాడ పట్టణంలో కళాశాల విద్యార్థు లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగిన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడు తూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షి ప్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. నిధులు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కళాశాల ఫీజులు చెల్లించలేక చదువులను మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోనాల గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌ డ్, మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్, చిరంజీవి, ఉమేష్, శ్రీనివాస్, హన్మాండ్లు, సాయికిరణ్, మోహన్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామజిక సేవలో ముందుండాలి

**అక్షరటుడే, తెయూ క్యాంపస్:** తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ - 4 ఆధ్వర్యంలో వలంటీర్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్‌లో భాగస్వామ్యం కావడంతో విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, సేవా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజ సేవలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని, ‘నాట్ మీ బట్ యూ’ అనే ఎన్ఎస్ఎస్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నర్సయ్య, వలంటీర్లు పాల్గొన్నారు.




## దోమల నివారణ చర్యలు



**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో దోమల నివారణకు మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టా రు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో మున్సిపల్ కమిషనర్ జీవన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ సిబ్బంది వార్డుల వారీగా ఫాగింగ్ చేపడుతున్నారు. కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో స్వయంగా పర్యవేక్షి స్తూ ఫాగింగ్ చేయిస్తున్నారు. ప్రతి గల్లీ, డ్రైనేజీలు, నీరు నిలిచే ప్రాంతా ల్లో ఫాగింగ్ చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల నివారణకు సహక రించాలని కోరారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పడకల్‌లో దొంగల బీభత్సం.. నగదు అపహరణ



**అక్షరటుడే, ఆర్మూర్:** జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్‌లో దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికంగా ఉన్న దుకాణాన్ని దోచుకున్నారు. మరో ఇంట్లో హంగామా చేశారు. జక్రాన్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో అర్ధరాత్రి ఓ దుకాణంతో పాటు మరో ఇంటిని లక్ష్యంగా చేసుకుని చోరీకి యత్నించడం స్థానికంగా కలకలం రేపింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్టోర్ తాళాలు పగలగొట్టి, రూ.3 లక్షల నగదును అపహరిం చుకెళ్లారు. మొదట గ్రామంలోని ఒక ఇంట్లోకి చొరబడ్డారు. అయితే అక్కడ వారికి విలువైన వస్తువులేవీ లభించకపోవడంతో ఖాళీ చేతులతో వెనుతిరిగారు. ఆ తర్వాత సమీపంలోని 'శ్రీ లక్ష్మీ నరసింహ స్టోర్' షట్టర్ తాళాలను విరగ్గొట్టి లోపలికి ప్రవేశిం చారు. షాప్‌లోని క్యాష్ కౌంటర్‌లో దాచి ఉంచిన రూ.3 లక్షల నగదును దోచుకున్నారు. ఉదయాన్నే షాపు తెరిచేందుకు వచ్చిన యజమాని తాళాలు విరిగి ఉండటం చూసి దిగ్భ్రాంతి చెందారు. వెంటనే జక్రాన్‌పల్లి పోలీసులకు సమాచారం అందించగా వారు హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు.

## అధ్వానంగా రహదారులు.. అవస్థల్లో ప్రయాణికులు





**అక్షరటుడే, నందిపేట్:** మండల కేంద్రంలోని రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రం నుంచి ఆర్మూర్ కు, జిల్లా కేంద్రా నికి వెళ్లే రహదారులపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహన దారులు ఆ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు మరింత దెబ్బతిని పలుచోట్ల గుంతలు పెద్దవిగా మారాయి. ముఖ్యంగా రాత్రివేళల్ల గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన రహదారుల మీదుగానే డొంకేశ్వర్, నందిపేట్ మండల ప్రభుత్వ కార్యాలయాల అధికారు లు నిత్యం ప్రయనిస్తుంటారు. వారికి ఈ ఛిద్రమైన రహదారులు కనిపించట్లేదా అని మండలవాసులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేయించి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### బండ్లు స్కిడ్ అవుతున్నాయి..



నిత్యం ఈ ప్రధాన రహదారిగుం డానే పొలం పనులకు వెళ్తుంటా ను. ఈ రోడ్లపై ప్రమాదకరమైన గుంతలు రాత్రి సమయంలో కని పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాము. అనేకసార్లు నా బండి స్కిడ్ అయ్యింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ గుంతల రోడ్డుకు మర మ్మతు చేయాలి. **– మంద సాయన్న, నందిపేట్**